# కాటు



## కప్పగంతుల మల్లికార్జునరావు


సుమతి, రామేశంల దాంపత్యం చూస్తుంటే, కాడికి కట్టిన ఒంగోలు జాతి జోడెద్దులు గుర్తుకొస్తాయి. వాక్కు విషయంలో తప్ప అన్ని విషయాల్లోను సరికి సరి వుజ్జీ

వస్తుతః యిద్దరూ ధనవంతులు, రూపవంతులు, ఆరోగ్యవంతులు, విద్యావంతులు. రామేశానికి ఏదో ఆఫీసరు వుద్యోగం. తల్చుకొంటే సుమతి కూడా వుద్యోగం సంపాదించేదే. కానీ భార్య భర్తలు యిద్దరు వుద్యోగాలు చేస్తూ కూర్చుంటే యింట్లో ఎన్ని యిబ్బందులు? బదలీలు...ఎడబాటులు ...పైగా పనిమనుష్యులకని, వంటమనుష్యులకని ఎక్స్ట్రా ఖర్చు. అంచేత ఆమె పుట్టింట్లో చిన్ననాటి అనుభవాలు గుర్తు చేసుకొంది. పాలు పెరుగులు అమ్మి, కూరగాయలు పెంచి, మగవాళ్ళకు తోడుగా ఆడవాళ్ళు పిల్లలు కూడా ఆర్జించకపోతే తన పుట్టిల్లు అంత ఎక్కి వచ్చేదా?

స్వయం వుపాధి పథకం క్రింద అప్పు తీసుకొని కోళ్ళఫారం పెట్టింది. కిచెన్ గార్డెన్ వేసింది. చిన్న డైరీఫారం నెలకొల్పింది. యింట్లో అన్నీ బంగారు బాతులే కావటంతో భర్తను మించిన ఆర్జనాపరురాలూ అయింది.

ఆర్జించేటప్పుడు ఎన్ని మెళుకువలు ప్రదర్శిస్తుందో, ఖర్చుచేసేటప్పుడు అన్ని మెళుకువలు తెల్సు సుమతికి. ఆ అంశంలోనే ఆమెకు రామేశం విరుద్ధం.

రామేశానిది సంపాదించటంతో పాటు ఖర్చుపెట్టే చెయ్యి. స్వంతానికే కాకుండా మొగయటాలకు పోయి పార్టీలు వినోదాలు, చందాలకని ఖర్చుచేస్తుంటాడు. సంపాదించే చెయ్యికి తెలియకుండా రెండో చెయ్యి ఖర్చుచేస్తుంటే ఆ సంసారం ఎక్కిరాదని సుమతి నిశ్చితాభిప్రాయం. అయినా ఆమె భర్తతో పోట్లాటకు దిగలేదు.


నూతన యౌవనం పొందండి.
సంతానవంతులు కండి!
[illegible]
డా॥ డి. [illegible]
ఆయుర్వేద భూషణ్,
[illegible]
గుడివాడ-521301
ఫోన్: 522 & 540



వరకట్నంలేని పెళ్ళి

వరకట్నానికి అమ్ముడు పోయే వరుని కొనడానికి సామర్థ్యంలేని నిస్సహాయకన్యాదాతలకు డాక్టర్ (శ్రీమతి) అశ్వినీలాల్ గారి కానుకలు


"కట్నం లేకుండా పెళ్ళి చేయడమెలా ?" రు. 15/-

"పెళ్ళి చూపులు ఏర్పాటు చేయడమెలా?" రు. 15/-

(పెళ్ళిచూపుల ఏర్పాట్లలో ఆడపిల్ల తల్లిదండ్రులు చేసే పొరపాట్లు, వాటిని సరిదిద్దుకొనే విధానాలు) పుస్తకం ఖరీదు M.O. చేయండి. ప్రతులకు :

శ్రీ జయలక్ష్మి పబ్లికేషన్స్,
ప్లాట్ నం. 91, న్యూ నల్లకుంట,
(పోస్టాఫీసు ఎదురుగా)
హైదరాబాదు - 500 044.







# కాడ

'చూడండి మీ సరదాలను నేను కాదన కూడదు కానీ కుటుంబమొక వ్యవసాయ క్షేత్రం లాంటిది దంపతులనేవారు సంసార మనే కాడికి వివాహం ద్వారా కట్టిపడేసి క్షేత్రంలోకి వదిలేసిన ఎద్దుల్లాంటి వారు. రెండు ఎద్దులూ కాడిని కలిసిమోసి, కలిసిదున్ని తేనే క్షేత్రం ఫలాలనిస్తుంది. ఎద్దులు చెరో వైపు లాక్కెళితే ఆ క్షేత్రం కొన్నాళ్ళకి బీడే అవుతుంది'

అంటూ సమయం సందర్భం చూసుకొని అనేక విధాల భర్తను మెల్లగా తనమార్గానికి మళ్ళించుకొంది. ఖర్చుచేసే విషయంలో రామేశం యిప్పుడు సుమతి ఎంత చెప్తే అంత. కాఫీ ఎక్స్‌ట్రాగా మరోసారి తాగాలన్నా భార్య పర్మిషన్ తీసుకోవల్సిందే.

అయినా కొట్టే చెయ్యి, తిట్టే నోరు వూరుకోవన్నట్టు, రామేశం అప్పుడప్పుడు మొహమాటాలకి పోయి, అఫిషియల్ ప్రెస్టీజి కోసం చందాలలిస్టులో చేరిపోతుంటాడు. అలాంటి సందర్భాలలో సుమతికి భర్తను చూస్తే జాలేస్తుంది. భర్త గౌరవానికి భంగం కలగకుండా ఎలాగోలాగా ఖర్చు తప్పించే ప్రణాళికలు వేయటంలో ఆమెకామె సాటి!

ఆరోజు రామేశం ఆఫీసునుంచి రావటమే ఆలస్యంగా వచ్చాడు. ఆఫీసు నుంచి రాగానే కోళ్ళఫారంని, కిచెన్ గార్డెన్ని చూసి భార్యను పొగడటం అతని అలవాటు. అలా చేయకుండా ఆవేళ షర్టు అయినా విప్పకుండా కుర్చీలో కూలబడ్డ భర్తను చూస్తే సుమతికి ముద్దేసింది.

ఫేనువేసింది. హార్లిక్స్ కలిపి యిస్తూ అతడిని ఆప్యాయంగా పలకరించింది బూట్లు లేసులు, షర్టు బటన్లు విప్పింది. ఫేను గాలికి అతని మొహం మీదాగ అల్లలాడుతున్న వెంట్రుకల్ని ప్రేమగా సర్దింది. సమయం చూసి అతని తలను కౌగిట్లోకి తీసుకొని తియ్యటి ముద్దొకదాన్ని ప్రేమగాయిచ్చింది.

'ఏమిటలా వున్నారు? చందాపద్దులో మళ్ళీ పేరు రాసి వచ్చారా?'

అలాంటి సందర్భాల్లో రామేశం వో పట్టాన అసలు విషయం చెప్పడు. లాలించి సుమతి రాబట్టాలిసిందే.

'ఊహూ' అంటూ తలను అమాయకంగా వూపేడు రామేశం.

'ఫ్రెండ్స్‌కు పార్టీ యివ్వటం కోసం అప్పుచేసేరా ? ఫర్వాలేదు చెప్పరూ ?'

'ఊహు.' అంటూ అతను తలవూపకుండా జేబులోనుంచి రెండు సినిమా టిక్కెట్లు తీసేడు. పాపం! సినిమాకు తనతో కల్సిపోదామని బుద్ధిపుట్టి అడ్వాన్సు బుకింగ్ చేయించివుంటాడు. ఆఫీసునుంచి పెందలాడే రావటానికి వీలుపడివుండదు. టిక్కెట్లు వేస్ట్ అయ్యాయని విచారపడుతున్నాడు!

ఆ ఆలోచనకు సుమతికి గర్వంకలిగింది.

'మీరెంత మంచివారండీ. అడ్వాన్సు బుకింగ్ చేయించి ఆలస్యంగా వచ్చినందుకు బాధపడుతున్నారా ? పరీక్షహాల్లోనైతే ఆరంభమయిన అరగంట దాటితే రానివ్వరుగాని సినిమాహాల్లో అలాంటి బాధలేదుగా ? నేను నిముషంలో తయారవుతాను. యిప్పుడెళ్దాం. మునిగిపోయిందేముంది ?' లేవబోయింది. రామేశం ఆమెను వదలేదు.

'యివాళకికాదు, టిక్కెట్లు రేపుకు'

'అయితే యింకబాధేముంది ? హాయిగా చూచొద్దాం. సినిమా ఏమిటి ?'

'కొత్తసినిమా. రేపే రిలీజ్ పైగా అగ్రనటీనటులు వున్నారు.'

'పరులకు దానాలు, ధర్మాలుచేస్తే దండగ కానీ – అప్పుడప్పుడు సినిమాకు వెళ్ళటం నాకుమటుకు సర్దాకాదనుకున్నారా ? రేపు వెళ్దాంలెండి. అవునూ ? అడ్వాన్స్‌బుకింగ్‌కు మీదగ్గర డబ్బెక్కడిది ?'

'అడ్వాన్స్ బుకింగ్‌కాదు'

'మరి ? ఎవరైనా మీ పార్టీ వుచితంగా యిచ్చారా ?'

'ఊహు పొరపాటుచేసేను'

'అసలు విషయంచెప్పు డియర్. నేను కోప్పడనుగా ?' అంటూ సుమతి ప్రేమగా అడగంగా అడగంగా రామేశం చెప్పాడు. ఆ వెంటనే సుమతి ఆలోచనలో పడింది.

'సినిమా రేపు వుదయమే! యిప్పుడెలా?'

అర్ధరాత్రికి ఆమె మనసులో ఛటుక్కున వో ఆలోచన మెదిలింది. సుమిత్ర ఆమె కళ్లముందు నిలబడింది.

* * *

సుమిత్ర, సోమేశ్వరరావుల దాంపత్యం చూస్తూన్నా, కాడికికట్టిన ఒంగోలు జాతి జోడెద్దులే గుర్తుకొస్తాయి. అయితే ఆ ఎద్దుల అందం పైపైనే. లోపల ఏదో క్రానిక్ డిసీజ్‌తో బాధపడూ నీరసంగా నిస్పత్తువుగావున్న బక్క ఎద్దులవి.

ఆ క్రానిక్ డిసీజ్ పేరు 'బీదరికం'

సుమిత్ర, సోమేశ్వరరావు లిద్దరూ బీద కుటుంబంలోంచే వచ్చారు. సుమిత్ర అందాన్ని చూచి మోహించాడు. ఆమె మంచితనంచేత ఆకర్షించబడ్డాడో, లేక ఆదర్శాల పొంగులో ఆమెను చూచి జాలిపడ్డాడో తెలియదుగానీ, కాటీకట్నంలేకుండాఆమెను పెళ్ళిచేసుకొన్నాడు. సుమిత్రది వానాకాలం చదువు. ఉన్నదానిలో జాగ్రత్తగా సర్దుకుపోవటంతప్ప ఆర్జించే మెళుకువలు తెలియదు.

సోమేశ్వరరావు కూడా డిగ్రీ తర్వాత చదువు ఆపి ఏదో వుద్యోగంవస్తే చేరిపోయి, వుద్యోగంలోవుంటూ పోస్టుగ్రాడ్యుయేట్ అయి, చిన్నగా లెక్చరర్ అయ్యాడు. జీతం తప్ప దమ్మిడీ పైఆర్జనలేదు. పేరుకు గజెటెడ్ అయినా కాలేజీలోనూ యింట్లోనూ ప్యూను మంచి ఆఫీసరుదాకా అన్నీ అతనే. ఆర్జనకన్నా గౌరవంగా కన్పించాల్సిన బాధ్యత ఎక్కువ. రాబడికన్నా కుటుంబ బాధ్యతలు, ఖర్చు హెచ్చు.

సోమేశ్వరరావు తన స్వంతానికి పైసా ఖర్చు చేయడు. కానీ తనమీద ఆధారపడ్డ వాళ్ళకి ఏలోటూ రానివ్వడు. బిడ్డల ఆనందం కోసం ఎంతైనా ఖర్చుపెడ్తాడు. వాళ్ళ ఆనందంకోసం, గౌరవంకోసం, తన సుఖాన్ని మవునంగా త్యాగం చేస్తాడు.

'ఎందుకండీ ? వాళ్ళకి మళ్ళీ కొత్త బట్టలు ? పోయిన దీపావళికి కొన్నారుగా ?'

'గడచిన దీపావళి పాతదే. రాబోయే దీపావళి కొత్తది'

'పోనీ- కాల్చిపారేసేవేగా ? బాణాసంచా లైనా కొనకుండా ఊరుకోండి'

'ఎదురింట్లో, పొరుగింట్లో మతాబాలు వెలగితే మన పిల్లల మొహంలోకి వెలుగు వస్తుందా ? ఆ పిల్లల మానసిక ఆనందానికి వెలగట్టటం కష్టంకాదూ ?'

'మీకు మరి బట్టలు లేవండీ వో రెండు జతలు కొనుక్కోండి. మీకన్నా నేము ముఖ్యమా ? అప్పుచేసైనా వచ్చేనెల మీరు కొనుక్కోవాల్సిందే'

చిరునవ్వే సమాధానం. అలా ఎన్నినెలలు, సంవత్సరాలు గడచిపోయాయో ?

ఆ దీపావళికి ఎలాగైనా భర్తకు మంచి పేంటు, షర్టు తనే కొనాలని సుమిత్ర నిర్ణయించుకొంది. గత దీపావళి నుంచే, అసలే తగ్గించిన ఖర్చుల్లోనుంచి మరికొంత తగ్గించి, చీమలా డబ్బు కూడబెట్టసాగింది. కానీ ధరలు నెలనెలా పెరుగుతూండె! పాలు, పూలు తగ్గించి, వేలుకూడబెట్టటం సాధ్యమా ?

దీపావళి దగ్గర పడుతోంది. అంత వరకు తను పోగుచేసినడబ్బు లెక్కచూచుకొంది. పర్వాలేదు. ఏదో వొకంది పేంటు షర్టు కొనటానికి సోయినడబ్బు కూడింది.




మీ గృహాలంకరణకు
కావలసిన
ఫర్నిషింగ్స్, డోర్ కర్టెన్స్
బెడ్ షీట్స్, టవల్స్
కార్పెట్ కవర్స్, సోఫా కవర్స్‌కు
దర్శించండి
ఫోన్: 73708
డెకార్స్
విజయవాడ-2

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.

వివాహము వాయిదా వేయ నవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్: 700, 1010.

పవిత్ర రుద్రాక్ష
1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు, శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్ళు, లభించును. కోరినవారికి ధరలపట్టి పంప బడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.
Shree Jagdamba Bhawan
(A.M.) SONEPAT.131001.

నరముల బలహీనత, గుప్తరోగములు, చర్మ వ్యాధులు, మొలలు, సెక్స్ బలహీనతలకు ఉత్తమ చికిత్స

చేయబడును.
పెండ్లి ముందు పెండ్లి తర్వాత యవ్వన నిపుణుని సంప్రదించండి.
Dr. Z. H. ROY
(Govt Regd)
Dr. K. Kesava Rao (Govt Regd)
R.T.C. X Road, సంధ్యాటాకీస్ ఎదుట,
హైదరాబాద్ — 20.
బ్రాంచి : కృష్ణాటాకీసువద్ద, కడప.

## కాడి

పిండికొద్దీ రొట్టె! ఆ రోజుకు పేంటు షర్టు కుట్టించి తీసుకొచ్చి యిచ్చి భర్తను ఆశ్చర్యపరచాలి! ఆయన ఎలాగూ పండుగకు, పిల్లలకీ తనకీ బట్టలు కొనక వూరుకోరు. యీసారి తమతోపాటు ఆయన కట్టుకొంటే అదీ నిజంగా తనకు పండగ!

'అమ్మగారూ...'

ఆ పిలుపుతో సుమిత్ర ఆలోచనలో నుంచి బయటపడింది. ఆరోజు ఆదివారం. సైగా భర్త ఏదో పనిమీద వూరుకెళ్ళేడు. పిల్లలు తలంట్లు అని బాత్‌రూమ్‌లో దూరేరు. అందుకే బియ్యంచేట ముందువేసుకొని తాపీగా ఆలోచనలో పడింది సుమిత్ర.

'ఎవరూ ?' అంటూ తలుపుతెర్చింది. సుమతిగారి ఆఫీసు ప్యూను.

'సినిమాకి టిక్కెట్లు వచ్చాయిటండీ మా అమ్మగారికి. వాళ కి వెళటానికి కుదరదట! మీరు వెళ్తారేమో కనుక్కొని రమ్మన్నారండీ. కొత్త సినిమా. యివాళే రిలీజ్'

యీలోగా పెద్దకూతురు తలంటు పోసుకొని తయారయి వచ్చింది. ఆ పిల్లకి సినిమాల పిచ్చి.

'వెళ్దాంమమ్మీ. సినిమా బాగావుంటుం దని మా స్కూల్లో టాక్ వచ్చింది' అని అందుకొంది. 'ఎన్ని టిక్కెట్లు ?' ప్యూనుని అడిగింది.

'రెండు అండీ. పదిగంటలకే ఆటప్రారంభంటండీ, మీకు వీలుంటే టిక్కెట్టుయిచ్చి రమన్నారండీ. మిగతా విషయాలు సాయంత్రం మాట్లాడుకోవచ్చుని చెప్పమన్నారండీ'

'ఆ టిక్కెట్లు వుచితంగాయిస్తున్నట్లా? అమ్ముతున్నట్లా ?' కూతురికి సందేహం చెప్పింది.

'అమ్మేటట్లయితే ముందే చెప్పదూ? ప్యూన్‌ని పంపుతుందా ? ఒకవేళ అమ్మితే మటుకు నష్టమేమిటమ్మా ? యీ సినిమా మనం ఎప్పుడోప్పుడు చూచితీరాల్సిందే. ఒక్కసారి మొట్టమొదటిరోజు, మొదటి ఆట చూద్దాం మమ్మీ' రహస్యంగానే అంది కూతురుకూడా.

సుమిత్రకెందుకో అనుమానంగా వుంది. అయినా ఆశ!

'మీ అమ్మగారినోసారి బయటకు రమ్మనరాదూ ? మాట్లాడుతాము'

'అమ్మగారు లేరండీ. ఎక్కడికో పనుండి వెళ్ళేరు. టిక్కెట్లు మీకక్కర్లేకపోతే రుక్మిణమ్మగారికో, సావిత్రమ్మగారికో యిమ్మన్నారండీ.'

'ఎందుకు? మేంపోతాంలే అంటీతో చెప్పు' కూతురే టిక్కెట్లు తీసేసుకొంది.

హడావుడిగా తల్లీకూతుళ్ళు రిక్షాకట్టుకొని వెళ్ళేసరికి ఆట అప్పుడే ఆరంభమయింది అయినా ఎవరో సాదరంగా ఆహ్వానించి తీసికెళ్ళి సీటులోకూర్చో పెట్టేరు. ఏమిటబ్బా! యింత మర్యాద ?

ఇంటర్వెల్‌లో తెల్సింది అసలువిషయం! అది బెనిఫిట్ షో!

'ఉచితంగా వచ్చిన టిక్కెట్లు కనక సరిపోయింది. అదే డబ్బిచ్చి అవుతే తలనొప్పి కొనుక్కొన్నట్లే!' అంది సినిమానుంచి తిరిగి వస్తుండగా సుమిత్రతో కూతురు.

* * *

'సినిమా టిక్కెట్లు తీసుకొన్నారుటా ? మాకు వేరే రెండుటిక్కెట్లున్నాయి. అయినా రావటం పడలేదండీ. కొత్త సినిమా చూచే ఛాన్సు కాస్తా పోయింది. సినిమా బాగుందిట?' అంది సుమతి సుమిత్రతో నవ్వుతూ — ఆ సాయంకాలం.

'థ్యాంక్స్ అండీ. పర్వాలేదు' అంది సుమిత్ర కూడా భయంభయంగా నవ్వుతూ.

'ఆ— సినిమా ఎట్లా వుంటేనేమండి ఏదో ఓ సంస్థకు విరాళం యిచ్చిన తృప్తి వుంటుందిగా ? నిజానికి 'బెనిఫిట్ షో' లన్నీ వూరికే చూపిస్తున్నట్లండీ. సినిమాకైతే అంత డబ్బుపెట్టి కొనుక్కువెళ్ళటం ఎందుకు?'

సుమిత్ర గుండె ఝారుమంది. కొంపతీసి ఆ విరాళం చెల్లించమనదు కదా ?

ఉదయం

చీకటి గుండెల్ని చీలుస్తూ
'వెలుగు' బొట్టుల్ని పిండితే
ఉద్భవిస్తోంది ఉదయం!
(హృదయం!)
— ఇమంది రామారావు

'విరాళం మావారు ముందుగానే చెల్లించారుటలండి తొందరేంలేదు. మీకు వీలున్నప్పుడే యివ్వండి' తియ్యగా అంది సుమతి. సుమిత్రకు గుండె ఆగినంత పని అయింది. సుమతి చెప్పిన అంకె విన్నాక నిజంగానే గుండె వో క్షణం ఆగింది. నీరసం శరీరాన్ని ఆవహించింది. రెండు టిక్కెట్లూ వెల పాతిక రూపాయలు!

'మీ వ్వాను ఆ విషయం మాకు చెప్ప లేదండి' అంది సగంచచ్చి సుమిత్ర.

'ఛ! అలాంటి విషయాలు వ్వానో చెప్పి పంపిస్తారుటండీ. మనకు పరువు తక్కువకాదూ? డబ్బు విషయాలు మనం మనం మాట్లాడుకోవాలండీ వ్వానుల దగ్గర ఎప్పుడూ మాటాడకూడదు చులకనై పోతాం. గుర్తుంచుకోండి' హితబోధ చేసింది సుమతి సుమిత్రకు ఏడుపొస్తోంది. కూతుర్ని తిట్టుకుంటోంది.

'మామూలు టిక్కెట్లను కొన్నావండీ. బెనిఫిట్ షో టిక్కెట్లని వో మాట చెప్పి పంపిస్తే బాగుండేది. మా అమ్మాయి పోరు పెట్టబట్టి వెళ్ళాను. అసలు మేమీ మధ్య సినిమాలు చూడటం లేదు. మీకు తెల్సుగా?'

'అందుకే కొత్త సినిమాకదా అని మీకు పంపించాను. 'బెనిఫిట్ షో' అని సినిమా హాలువద్ద పెద్దబోర్డు కట్టేరుటగా? చూడలేదూ?'

చూడకపోవటం. తనతప్పే! కానీ అందుకు యింత పెద్దశిక్షా?

'ఏమైనా పాతికరూపాయలు ఖర్చు అమకుంటె నేను సినిమాకు వెళ్ళక పోదునండీ.' ధైర్యం తెచ్చుకొని చివరికి సుమిత్ర గట్టిగానే అంది.

"బాగుందండోయ్ మీ ధోరణి? యింతకీ మీ వుద్దేశ్యం ఏమిటి? డబ్బు యివ్వనంటారా? సినిమా చూచిందిమీరు! డబ్బు నేను చెల్లించాలా! బాగుందండీ న్యాయం?" అమితనిష్ఠూరంగా అన్నా సుమతి మొహంలో కోపం ఎక్కడా లేదు. ప్రసన్నంగా, శాంతంగానే వుందామె గొంతు.

'మామూలు టికెట్లకయ్యే డబ్బు...'

'ఛ ఛ! మీ లాంటి వాళ్ళనాల్సిన మాట కాదండీ అది! వో మంచి కార్యానికి సహాయం చేశామనుకొన్నా సరిపోతుందే? మీమీద అభిమానంవుండి ఆ టిక్కెట్లు మీకు పంపించాము రంగమ్మగారు, రాధమ్మగారు మీకు పంపించినందుకు నిష్ఠూరం ఆడేరు కూడా. బెనిఫిట్ షో గనుక మనకు అంత చీప్‌గా చిక్కాయి మామూలు షోలకు అవే టిక్కెట్లు, రెండూ వంద, యాభైలు పోసి కొన్నారట! తెల్సా?'

'మీరు నాకుముందే యీ విషయాన్నీ చెప్పి పంపాల్సిందండీ.'

'మళ్ళీ అదే మాటంటారు! స్నేహ ధర్మంగా పంపించానుకాని, నేనేం టిక్కెట్లని బాక్‌లో అమ్ముకొంటున్నానా? మేము తీసుకొన్నటిక్కెట్లు, మాకు వీలుకాక మీకిచ్చాం. మీరు వెళొచ్చారు. వెధవ పాతికరూపాయలకి మీరిలా మాట్లాడుతారని తెలిస్తే అసలు మీకు పంపించే దానినా? పోనిలెండి. మనం యీ విషయం పై తగాదాలాడుకోవద్దు. అసహ్యంగా వుంటుంది. అన్నయ్యగారొచ్చాక ఆయనతో చెప్దాం. ఆయన నిర్ణయానికి యిరువురం కట్టుబడి వుందాం. సరేనా?'

సుమతి విడిచిన ఆఖరి అస్త్రం సుమిత్ర మీద పనిచేసింది.

భర్తకు యీ విషయం తెలిస్తే బాధ పడ్తాడు గౌరవం కోసం డబ్బు యిస్తాడు. డబ్బుపోయి ఆయనక్కూడా యీ మనస్తాపం ఎందుకు?

'సరేలెండి. మళ్ళీ ఆయన దాకా ఎందుకు? మీ డబ్బు మీరు తీసుకోండి'

కష్టపడి, భర్త బట్టలకోసం కూడబెట్టిన డబ్బులోనుంచి పాతికరూపాయలిస్తూ మౌనంగా ఏడిచింది సుమిత్ర! తీసుకుంటూ ఎగతాళిగా మనసులోనే నవ్వుకొంది సుమతి!


"యిదిగో - టిక్కెట్టుకి పదిహేను రూపాయలు. వాళ్ళెవరికో యిచ్చేయండి వెంటనే. కానీ యిలాంటి కంచి గరుడ సేవలు మరెన్నడూ చేయకండి యీ పది తీసుకెళ్ళి మంచి సినిమాకి టిక్కెట్లు రిజర్వు చేయించండి సర్దాగా వెళ్దాం' అంది గర్వంగా సుమతి భర్తతో.

'యూ ఆర్ ఎ జీనియస్ డార్లింగ్' అన్నాడు రామేశం ఆమెను అమాంతం వాటేసుకొని, ముద్దు పెట్టుకునే భంగిమను అభినయిస్తూ.

ఆ కాడికి కట్టిన ఆ జోడెద్దులు అలా ఆడుతూ పాడుతూ అలవోకగా తమ క్షేత్రంతోపాటు ఇతర క్షేత్రాలలోకి జొరబడి దున్నుకొని సస్యశ్యామలం చేస్తున్నాయి. కనుకనే ఆ కాడికి ఎద్దుల బరువులేదు. ఆ ఎద్దులకి కాడి బరువు అన్పించదు. అలాంటి ఎద్దులని తనకు కట్టినందుకు కాడి గర్విస్తుంటుంది. అంతా తన గొప్పే అని మురిసి పోతుంది!

* * *

ఇదేమిటి? ఈనగాచి నక్కలపాలు చేసినట్లు అయిందేమిటి? వుంగరాల చేత్తో మొట్టే నొప్పి వుండదు అన్నట్లు చేసింది సుమతి! అన్ని తెలితెల్చి తను వ్యామోహంలో పడి పోయిందా? భర్తకు వో జతబట్టలు కొనియిచ్చే సమర్ధత లేదా తనకు? ఏం సంసారం యిది? మునుగుతూ లేస్తూ ఎన్నాళ్ళీదటం?



ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు.
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2×2 రూబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు ....వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిలు వస్త్రముల షోరూమ్
ఓ.డి. హాస్పటల్ రోడ్డు
గవర్నరుపేట విజయవాడ-2

పెండ్లి ముందు, తర్వాత

వ్యక్తిగత గుప్తరోగము
లకు శాస్త్రీయమైన ఆ...
...
బారత ప్రఖ్యాతి సెక్స్ స్పెషలిస్ట్
Dr. RAI
(GOVT.REGD)
ఉ. 9.00 నుండి 1 గం వరకు సా. 4 నుండి రాత్రి 9.30 వరకు
ఆదివారం సెలవు లేదు.
రాయ్ మెడికల్ హాల్
ESTD (1950)
అలంకార్ టాకీసు ఎదురుగా... గాంధీనగర్
విజయవాడ-3. Ph: 74658

మాతాస్టుడియోస్
MATHA STUDIOS
COLOUR LAB
Photographers & Dealers
ELURU ROAD • VIJAYAWADA 520 002 • PHONE:75118
WE DELIVER YOUR COLOUR FILMS & PRINTS IN 24 HOURS
LABS ARE EQUIPED WITH LATEST FULLY AUTOMATIC MACHINES
PROMPT & QUALITY ARE OUR WATCHWORDS

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్‌ను
వాడిన స్త్రీలు ఎందరో!
ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు ________
విలాసము ________
________ PIN ________


కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్

# కాడి

భర్త వూరినుంచి తిరిగి వచ్చినా యివే ఆలోచనలు - ఆవేదన!

ఆరోజు ఆఫీసునుంచి వస్తూనే భార్యకు వో వుత్తరం అందించాడు. వుత్తరానికి నాలుగుమూలలా పసుపు పూసివుంది — శుభసూచకంగా!

"మా చెల్లెలికి కొడుకు పుట్టేడట! బాలసారెకు రమ్మని రాశాడు బావ." నీరసంగా అన్నాడు కుర్చీలో కూలబడూ.

భర్త మనసులో బాధను అర్థంచేసుకో గలదు సుమిత్ర. పిల్లలనువదిలేసి తామిద్దరూ వెళ్ళాలన్నా రైలు ఛార్జీలకే బోలెడంత ఖర్చు. వెళ్ళకపోతే నిందలు - నిష్ఠూరాలు! తప్పించుకొనేదారిలేదు.

మెదలకుండా లోపలికెళ్ళి మిగిలినడబ్బు తెచ్చి భర్తచేతిలో పెట్టింది సుమిత్ర.

'అర్థాంగి అంటే యిలా వుండాలి' అనుకుంటూ సోమేశ్వరరావు కళ్ళు మెరిసేయి

బాలసారెనుంచి తిరిగివస్తూ భార్యా భర్తలిద్దరూ, నెలాఖరుకు రోజులు లెక్కబెట్టుకో సాగేరు!

అలా ఆ కాడికికట్టిన ఆ రెండెద్దులూ, పడూ లేస్తూ, వొకరు అలిసిపోతే మరొకరు వోదారుస్తూ, బరువుగా, భారంగా, కాడిని యీడుస్తూ క్షేత్రాన్ని దున్నుకొంటూ, చావకుండా బతకటానికి అవసరం మేర పండించుకొంటూవున్నాయి ఆ యిద్దులకి కాడి బరువు. ఆ కాడికి, ఎద్దులంటే విసుగు— బరువు.

అయినా, ఆకాడికి యెద్దులు, యెద్దులకి కాడి తప్పదు.

కానీ...

మొదటి జత యెద్దుల్నిచూచి రెండోజత యెద్దులు మనసులోనన్నా మవునంగానన్నా యేడవటం సహజం కదా? వొకేజాతి అయినా ఆ యెద్దులకంత ఆరోగ్యమేం? తమకెప్పుడూ యీ రోగమేం? యీ యెద్దు యెద్దుల పోట్లాటగా మారితే?

అయితే — రెండోకాడి మొదటికాడిని చూచి యేడవదు. కోపంతో కళ్ళెర్రచేస్తుంది. వీలైతే ఆ మొదటి కాడిని విరగ్గొట్టేద్దామన్నంతకోపం? ఆ కోపం కాడులమధ్య స్పర్థకు దారితీస్తే?... ఏట్‌లీస్ట్, లెట్‌గాడ్ ఫర్‌బిడ్‌యిట్ - వేర్‌మేన్ ఫెయిల్స్!